# గీతా పంచామృతమ్

(ఐదు సంగ్రహ గీతార్థసారములు)




సూర్యప్రసాదరావు

**GEETHA PANCHAMRUTHAM**
(ESSENCE OF FIVE GEETHAS)

By
**SURYA PRASADA RAO**

©AUTHOR

First Edition
**July, 2019**

**Copies : 1000**

**₹100/-(Rupees One Hunderd Only)**

D.T.P:
Smt K.Lalitha
Sri K.Lakshminarayana
Mamillagudem, Khammam,

**Printers:**
Shanti Sneha Offset Printers, Vijayawada-9291111312

ⓔbook available with kinige.com

**For Copies :**
**SRI M.SURYA PRASADA RAO**
Retired Lecturer
H.No. 5-6-18/B, Pakabanda Bazar,
Behind Petrol Bunk,
KHAMMAM- 507 001, Cell: 9885156844,
email: marojusprao@yahoo.co.in,
marojusuryaprao@gmail.com

# గీతా పంచామృతమ్

## విషయసూచిక


| | | పేజీ నెం. |
|---|---|---|
| I. బ్రహ్మగీత | – | **26** |
| II. **జాజలి – తులాధారగీత** | – | 52 |
| III. శ్రీవశిష్ఠ గీత | – | **73** |
| IV. **పూర్వార్థము** | | |
| 1) బ్రహ్మైక ప్రతిపాదనము | – | 83 |
| 2) భుశుండోపాఖ్యానము | – | 86 |
| 3) శివపూజోపాఖ్యానము | – | 90 |
| 4) అర్జునోపాఖ్యానము | – | 94 |
| 5) మనోనాశనము | – | 98 |
| 6) భగీరథోపాఖ్యానము | – | 99 |
| 7) చూడాలోపాఖ్యానము | – | 102 |
| 8) కచోపాఖ్యానము | – | 108 |
| 9) భృంగీశోపాఖ్యానము | – | 109 |
| 10) ఇక్ష్వాకోపాఖ్యానము | – | 110 |
| V.**ఉత్తరార్థము** | | |
| 1) దృశ్యోపశమనము | – | 115 |
| 2) విద్యాధరోపాఖ్యానము | – | 117 |
| 3) మంక్యుపాఖ్యానము | – | 121 |
| 4) మనోహరిణకోపాఖ్యానము | – | 127 |
| 5) పరమార్థ నిరూపణము | – | 131 |
| 6) సిద్ధగీత | – | 132 |
| 7) ఆధ్యాత్మ విచారణ | – | 136 |
| 8) శ్రీరామ విశ్రాన్తి | – | 141 |

| | | |
|---|---|---|
| IV. **గోపీగీత** | **–** | **146** |
| V. **అష్టావక్రగీత** | – | 174 |
| 1) ఆత్మజ్ఞానబోధ | – | 176 |
| 2) ఆత్మజ్ఞానానుభూతి | – | 180 |
| 3) ఆత్మజ్ఞాన శోధన | – | 183 |
| 4) ఆత్మోన్నతి | – | 186 |
| 5) చతర్విధలయలు | – | 188 |
| 6) ఉన్నతజ్ఞానము | – | 189 |
| 7) ఆత్మజ్ఞాన స్వభావము | – | 191 |
| 8) బంధ మోక్షములు | – | 192 |
| 9) నిర్వేదము | – | 194 |
| 10) ఉపశమము | – | 197 |
| 11) నిశ్చయజ్ఞానము | – | 199 |
| 12) యథాతథము | – | 202 |
| 13) ఆనందము | – | 205 |
| 14) నిశ్చలత | – | 207 |
| 15) ఆత్మజ్ఞానము | – | 208 |
| 16) విశేషోపదేశము | – | 214 |
| 17) తత్త్వజ్ఞుడు | – | 216 |
| 18) శాంతి | – | 220 |
| 19) ఆత్మస్థితత్వము | – | 235 |
| 20) జీవన్ముక్తి | – | 236 |
| VI. **ఉపయుక్త గ్రంథావళి** | **–** | **238** |
| VII. **వ్యక్తిగతమ్** | **–** | **239** |

# బ్రహ్మగీత

మన ఆర్ష వాఙ్మయాన్ని వేదములు, శాస్త్రములు, పురాణములు, ఇతిహాసములు సుసంపన్నం చేస్తున్నాయి. వేద విజ్ఞానాన్ని విస్తరింప చేయడానికి అరణ్యకములు, బ్రాహ్మణములు, ఉపనిషత్తులు ఆవిర్భవించాయి! వేదముల నుండియే పరమాత్మ అఖిల జగత్తును సృష్టించె ననుట ఆర్యోక్తి.

***'యోవేదోభ్యోఖిలం జగత్ నిర్మమ్!'***

నిర్మించిన జగములను సక్రమముగా నడిపించుటకు శాస్త్రము లవసరమైనాయి. వేద ధర్మములు చెప్పు వానిని శాస్త్రములు అన్నారు. ఆ ధర్మములను పాటించని వానిని నాస్తిక శాస్త్రములన్నారు. అందుకే కాళిదాసు మహాకవి ఇలా వివరించాడు.

***'శృతేరివార్థం స్మృతి రన్వగచ్ఛత్।'***

శాస్త్రములను ఉపదేశముల రూపములో మిత్ర వాక్యములవలె చెప్పుటకు పురాణములు ఆవిర్భవించాయి. అందుకే పురాణములు **'మిత్రసమ్మితముల'**ని అనబడతాయి.

***భిభేత్యల్పశ్రుతా ద్వేద్రోమామయం ప్రహరేదిత్***
***వేదశాస్త్ర పురాణాభ్యాం వేదం సమూహ బృంహయేత్***

మిడిమిడి జ్ఞానము గల వారిని చూచి 'ఎక్కడ తనను చంపి వేస్తారోనని!' వేదములు భయపడతాయంట! వేదములను బ్రతికించడానికే ఇతిహాసాలూ, పురాణాలు ఆవిర్భవించాయని విజ్ఞులు చెబుతారు. వేద పరమార్థాలను ప్రజలకు అందించడానికే అవి జన్మించాయని ఆర్యోక్తి!

**'పురా–అనక్తి'** అనగా పూర్వవిషయములను స్పృశించునది యని అర్థమొస్తుంది! **'పురాऽపినవమ్'** అంటే... ప్రాచీన విషయములు చెప్పుచున్నప్పటికి నిత్య నూతనముగా కనిపించుచున్నాయని అర్థము!

***పురా విషయాన్ నయతీతి పురాణమ్!***

పూర్వ సంప్రదాయములైన ధర్మాది విషయములను మనకు అందించునవి **పురాణములని** నిర్వచనం కనిపిస్తుంది!

*'నహి విజ్ఞాన సర్వస్వం పురాణా ద్వేదసమ్మితాత్!'*

పురాణములు పదునెనిమిది సంఖ్యలో నుండి **అష్టాదశ పురాణములని** వ్యవహరింపబడుతున్నాయి. ఈ పురాణములన్నీ వ్యాస విరచితములే! వానిని నిర్వచించుటకు, గుర్తుంచుకొనుటకు దేవీ భాగవతములో ఒక శ్లోకము బాగా ఉపయోగపడుతుంది.

*భద్వయం, మద్వయం చైవ బ్ర త్రయం, వ చతుష్టయం*
*అ నా ప లింగ కూ స్కా ని పురాణాని నవద్వయమ్!*

ఈ పదునెనిమిది పురాణాలలో మొదటి రెండు **'భ' అక్షరముతో** మొదలైనవి. మొదటిది భాగవతము, రెండవది భవిష్య పురాణము. **'మ' అక్షరముతో** మొదలైన మార్కండేయ, మత్యపురాణాలు రెండు! **'బ్ర' అక్షరముతో** మొదలైన మూడు పురాణాలు బ్రహ్మపురాణం, బ్రహ్మాండ పురాణం, బ్రహ్మవైవర్తా పురాణం! నాలుగు పురాణాలు **'వ' అక్షరంతో** మొదలౌతాయి! అవి వామన, విష్ణు, వాయు, వరాహ పురాణాలు! **'అ'తో** మొదలైనది అగ్ని పురాణం! **'నా' అక్షరముతో** మొదలైనది నారద పురాణం! **'ప' అక్షరముతో** మొదలైనది పద్మ పురాణము! **'లింగ' అక్షరములలో** 'లింగ పురాణము' 'గరుడ పురాణములున్నాయి. **'కూ'తో** మొదలైన కూర్మ పురాణము, **'స్కా' అక్షరముతో** మొదలైనది స్కాందపురాణము! ఈ విధముగా **అష్టాదశ పురాణములు** వివరించబడతాయి.

పవిత్రమైన హిందూమత గ్రంథాలన్నింటికీ పూర్వం **'జయం'** అనే నామధేయముంది! వానిలో పురాణములున్నాయని **'భవిష్యత్ పురాణంలో'**ఒక వివరణ దర్శనమిస్తుంది!

***అష్టాదశ పురాణాని రామస్య చరిత్రం తథా***
***కార్ష్ణం వేదం పంచమం, యన్మహా భారతం విదుః***

# జాజలి - తులాధార గీత

జాజలి మహర్షికి తులాధారుడను వణిక్ ప్రముఖునకు మధ్య జరిగిన ధర్మసంబంధ ఆచారవైశిష్ట్యతా, ప్రాముఖ్యతా సంవాదము **'తులాధారగీతగా'** ప్రసిద్ధి చెందింది. ఇది శ్రీ మహాభారతము శాంతి పర్వము పంచమాశ్వాసములో మోక్షధర్మ పర్వములో దర్శనమిస్తుంది. ధర్మపాలన, ధర్మాచరణ విషయమున ఆచారములను త్రికరణ శుద్ధిగా ఆచరించుట, వృత్తినే దైవముగా భావించుట, వృత్తి ఆచరణే దైవారాధనగా అనుష్టించుట వలన కలుగు లాభములను ధర్మరాజుకు భీష్మాచార్యుడు **ధర్మ సందేహ నివారణా వృత్తాంతములుగా** వినిపిస్తాడు.

అంపశయ్యపై పరుండి ఓపికగా తాను అడుగుచున్న అనేక ధర్మ సందేహములకు సమాధానములు చెబుతున్న భీష్ముని ధర్మరాజు ధర్మ లక్షణములను వివరించమని అడుగుతాడు.

"పితామహా! వివిధ యుగములలో ధర్మ విషయమై వేదములు వివిధ విధములగు రూపములను నిర్వచిస్తున్నాయి. ధర్మము సూక్ష్మమైనదని అనుకొన్నప్పటికి అది పర్వతము వలె స్థూలమైనది. ధర్మము కత్తి అంచువలె పదునైనది. సజ్జనులు సైతం ధర్మ విషయమున నిర్ణయ విధి విధానము కోసం మనసున భయపడుచున్నారు. కొందరు స్వార్థము కోరువారు యజ్ఞములు చేయుచున్నారు. వేతనము కొరకు వేద అధ్యాపనము చేయుచున్నారు. ద్రోణాచార్యులు, కృపాచార్యుల వంటి బ్రాహ్మణోత్తములు తమ స్వధర్మము విడిచి పెట్టి ధనుర్వేదము అధ్యాపనములు చేస్తూ క్షత్రియ ధర్మము పాటిస్తున్నారు. ధర్మము అందరూ ఆచరించునదిగా ఉండవలయునుగదా! కానీ అలా జరుగుట లేదు. ధర్మాచరణముతో కొందరు లాభము పొందుచున్నారు. మరికొందరు నష్టపోవుచున్నారు. కనుక పండితులు నిర్వచించిన, విజ్ఞులు విశదీకరించిన **ధర్మ స్వరూపమును** దయచేసి వివరించమని" ప్రార్థిస్తాడు.

అది విని భీష్ముడు సంతసించి ధర్మరాజు ధర్మ సందేహములకు తగు సమాధానములు చెప్పసాగాడు.

“ధర్మవందనా! **ధర్మమునకు మూడు సుందరమైన ఆకారములున్నాయని** విజ్ఞులు చెబుతారు. **మొదటిది...** వేదములపై భక్తి! **రెండవది** స్మృతులపై విశ్వాసము. సదాచారము **మూడవది!** నాల్గవ ఆకారమున్నదనీ... అది ధనమనీ కొందరు పండితులు చెబుతారు. న్యాయము తప్ప అన్యాయముగా ధనమును ఆర్జించడం మహాపాపమని చెప్పవచ్చును. అన్ని ధర్మములలోకి రెండు మేలైన ధర్మములున్నాయి. అసత్యము పలుకకుండా సత్యపాలనము చేయుట మొదటిది! ఇతరుల ధనము ఆశించకపోవడం రెండవది!. శాస్త్ర విరుద్ధమైన ధర్మము చేయడం చవిటి నేలలో విత్తనము నాటడమే అవుతుంది.

“ధర్మ స్వరూపము చాలా సూక్ష్మమైనది.... అగోచరమైనది. ధర్మములు అనేక విధములుగా ఉంటాయి. అందువలన అన్ని ధర్మములలో సారభూతమైనది... **ధర్మ నిజస్వరూప జ్ఞానమని’ చెప్పవచ్చు. దానినే కరతలామలకమని** చెబుతారు. అంటే... అరచేతిలో ఉసిరికాయ ఉంచుకొని ఆరోగ్యమును గురించి ఆలోచించునంత స్పష్టముగా చెబుతాను.

***ఒరు లేమి యొనర్చిన***
***నరవర! యప్రియము తన మనంబున కగు దా***
***నొరులకు నవి సేయకునికి***
***పరాయణము పరమధర్మ పధముల కెల్లన్‌।***

(మహాభా. శాంతి. పంచమ 220వ పద్యం)

రాజా! ఇతరులకు ఏమి చేస్తే అది అప్రియమని అనిపిస్తుందని గ్రహించాలి! అటువంటి అప్రియములు ఇతరులకు చేయకుండా ఉండడమే ‘ధర్మమని’ నిర్వచింపబడుతుంది. అలా ఉండడమే అన్ని ధర్మ మార్గాలలో ఉత్తమమైన ఆలంబనగా ఉన్నదని చెప్పవచ్చు. అన్ని ధర్మములలోనూ ఇదే ఉత్తమమనీ, ఇంతకన్నా సంక్షిప్తముగా ఎవరూ ధర్మమును నిర్వచించి ఉండకపోవచ్చు” నని భీష్ముడు ధర్మ స్వరూపమును వివరిస్తాడు.

అది విని ధర్మరాజు భీష్మునకు నమస్కరించి కృతజ్ఞతలు తెలుపుకుంటాడు.

# పూర్వార్ధము

## 1.బ్రహ్మైక ప్రతిపాదనము

*"ఆద్యన్తవర్జితవిశాలశిలాన్తరాల*
*సంపీడచిద్ఘనపుర్గనామలస్త్వమ్*
*స్వస్థోభవాజరరపల్లవకోశలేఖా*
***లీలాస్థితాఖిల జగజ్జయ తే నమస్తే॥*** (నిర్వాణ. బ్రహ్మ. 07వ శ్లో)

శ్రీరామచంద్రా! నీవు చిదాత్మవు! అంతులేని అంశ రహితుడవు! నీ విశాలమైన నిజ స్వరూపమును స్మరింపుము! వాస్తవముగా నీవట్టి ఆత్మరూపుడనే అయి ఉన్నావు! నీవు నిజముగా బ్రహ్మ స్వరూపుడవు! నీ రూపము ఆద్యంత రహితమై, ఘనీభూతమై, నిర్మలమైనది. నీవు దుఃఖాది వికార భాజితుడవుకావు. మహాతరంగములచే గంభీరమై ప్రకాశించు **రామోపాధియను** తరంగము గలవాడవు. నీవు ఆకాశము వలె నిశ్చలుడవు. నిర్మల స్వభావుడవు. ఉత్తమ ఆచార వ్యవహారములు గావించువాడవు. చంపదగిన యట్టి మహాశత్రువును గూడా నీవు స్వాభావిక మిత్రుని వలె చూడగలవు. అట్టి నీకు నమస్కారమని" వశిష్ఠ మునీంద్రుడు అనగానే శ్రీరాముడు ప్రతి నమస్కారము చేస్తాడు.

తరువాత ఆత్మ స్వరూపమును, ఆత్మజ్ఞాని, బ్రహ్మ భావనా లక్షణములు వివరిస్తాడు.

"శ్రీరామచంద్రా! నీవు ఆత్మ స్వరూపమును ఎరిగిన వాడవు. ఆత్మజ్ఞానము గల వాడవు. ఆత్మ స్వరూపమునకు చెందిన **ఐదు లక్షణములు** నీలో ఉన్నాయి. సత్య స్వరూపమైన ఆత్మస్థితిని బొందిన వానియందు ఇంద్రియములు మిత్ర రూపము దాల్చుట **మొదటి లక్షణము.** శరీరమునకు సంబంధించినవి కానప్పటికీ శరీర ఆత్మలు రెండు **సత్ అసత్** రూపములను కలిగియుండట **రెండవ లక్షణము.**

***"జడ స్యాజ్ఞస్య తుచ్ఛస్య కృతఘ్నస్య వినాశినః***
***శరీరకోపలస్యాస్య యద్భవత్యస్తు తత్తథా॥*** (బ్రహ్మ. 16వ శ్లో)

ఈ శరీరముతో ఆత్మకు ఎటువంటి సంబంధము లేదనుకొనుట **మూడవ**

**లక్షణము.** శిల వంటి జడమైన, అజ్ఞానమైన తుచ్ఛమైన, కృతఘ్నమైన వినాశవంతమైన శరీరముతో ఆత్మ సంబంధము పెట్టుకోదు. బ్రహ్మమున్న దేహములో ఉన్నప్పటికీ జలములో నున్నప్పటికీ సంబంధము లేని కమతము మాదిరి ఆత్మ ఉండుట **నాల్గవ లక్షణము.** ఆకాశము వలె తనలో వ్యాపించిన వాయువు లక్షణములు స్వీకరించినట్లు దేహాదుల మరణములు, ఆపదలు, సుఖదుఃఖములు, ఉత్పత్తి వినాశములను స్వీకరించక పోవడం **"ఐదవ లక్షణము"** అని ఆత్మ స్వరూపమెరిగిన శ్రీరాముని అభినందిస్తాడు.

క్షణ మాగి వసిష్ఠుడు **ఆత్మజ్ఞాని లక్షణములు వివరిస్తాడు.**

"రామచంద్రా! ఆత్మజ్ఞాని **షట్ లక్షణ సమన్వితుడని** చెప్పవచ్చును. చేతనాశక్తి యొక్క జ్ఞానమే **ఆత్మజ్ఞానమౌతుంది.**

"జననము, బాల్య, కౌమార, యౌవన, వార్ధక్య మరణాదులను మరల మరల పొందకపోవుట **మొదటి లక్షణము.** అజ్ఞానికి అపారముగా, అగాధముగా తోచిన ఈ జగత్తంతా ఆవు అడుగంత అల్పముగా కనిపించుట **రెండవ లక్షణము.** మేము గొప్ప కులమందు జన్మించిన వారమని, గొప్పవారమని అనుకోక పోవుట క్షణమాత్ర జీవితమే మహాసంతోష క్షణమని భావించుట **మూడవ లక్షణము.**

"వాసన, అగ్ని, ఋణము, వ్యాధి, శత్రువు, స్నేహము, వైరము, విషము వంటి విషయములు కొంచెము మిగిలి యున్నప్పటికీ బాధపడక పోవుట **నాల్గవ లక్షణము!** ఇదంతా బ్రహ్మము కాదను అవిద్యను దూరం చేసి, ఇదంతా బ్రహ్మమను విద్యను కలిగి అవిద్యను క్షయించుట **ఐదవ లక్షణము.** మనస్సు పంచేంద్రియములు క్షయించునప్పుడు మాత్రమే ఆవిష్కరింపబడును. సమస్త ఇంద్రియముల కతీతమైన అగోచరమైన ఆత్మను ఎరుగుట **ఆరవ లక్షణముల"**ని వివరిస్తాడు.

అప్పుడు శ్రీరాముడు "మునీంద్రా! ధీరులు, మహాధీమంతులు, మహనీయులైనవారు శోకరహితులై వర్థిల్లుటకు కారణమును వివరించమని" అడిగినప్పుడు వసిష్ఠుడు శోక రహితులగుటకు కారణములైన **ఆరు బ్రహ్మాభావనా లక్షణములు** వివరిస్తాడు.

# గోపీగీత

మురళీధరుని వేణుగానానికి ఆనందపారవశ్యంలో ఓలలాడి సర్వస్వమూ వదలి వచ్చిన గోపికలను వదలి కంసవధకై అక్రూరునితో ద్వారకకు బయలుదేరుతూ శ్రీకృష్ణుడు తన నెచ్చెలి, చెలికాడైన ఉద్ధవుని గోపికల వద్దకు పంపగా వెల్లడైన వారి భక్తి, ప్రేమలను మనోహరంగా వివరించే గోపీగీత శ్రీమద్భాగవతము దశమస్కందములో దర్శనమిస్తుంది.

అది యమునా సుందర తీరము! అందరికీ కనువిందు చేసే అందాల బృందావనము! అందులో నందనందనుడైన వేణుమాధవుడు మధుర మధుర మురళీ స్వనములతో లోకములను పరవశింప చేయనారంభించాడు. చల్లని మెల్లని పిల్ల తెమ్మెర వింజామరలు వీవసాగింది. మలయానిలం సుతిమెత్తగా కదలే యమునా తరంగాలకు పరిమళాలు అద్దనారంభించింది. పున్నమి వంటి వెన్నెల కన్నుల పండువగా ప్రకృతిని పులకరింపచేస్తోంది. పొగడ పూలు విరబూయనారంభించాయి. పున్నాగపూలు విచ్చుకోనారంభించాయి. కర్పూర వృక్షములు కమ్మని వాసనలు వెదజల్లనారంభించాయి. బందూక వృక్షములు రసబంధుర సువాసలు వ్యాపింపచేయసాగాయి. చందనవన వృక్షములు సుగంధభరిత శీతల పరిమళ లహరులను పంచనారంభించాయి. కువల వృక్షములు కువకువలు వినిపించసాగాయి. ప్రియకల్పములు ప్రియాతి ప్రియమైన భావనల పంచనారంభించాయి.

***వివిధ గోపచరేణుషు విదగ్ధో వేణువాద్య ఉరుధా నిజ శిక్షాః***
***తవ సుతః సతి యదాధర బిమ్బే దత్త వేణు రనయ త్స్వరజాతీః***
***సవన శస్తదుపధార్య సురేశాః శుక్ర శర్వ పరమేష్ఠి పురోగాః***
***కవయ ఆనత కన్దరచితాః కశ్మలం యముర నిశ్చితతత్త్వాః***

ఓ యశోదా! నీ కుమారుడు వివిధ గోపక్రీడలందు దక్షుడైనవాడు! నిపుణుడైనవాడు. అతడు వేణువును అధరములపై ధరించి మృధుమధుర స్వరములు

ఆలపిస్తున్నాడు! అవి విన్న ఇంద్ర, శివ, బ్రహ్మాది దేవతలు సంపూర్ణ హృదయములతో అవధాన చిత్తులై స్వర మధురిమలను ఆస్వాదిస్తున్నారు. వారి వారి నిజస్వరూపములు గ్రహించలేక కలత చెంది యున్నారు. సమస్త చరాచర ప్రపంచము తన్మయత్వముతో తమ యునికినే మరచిపోవుచున్నది.

సమస్తలోకములు పరవశించిపోతున్న తరుణములో వేణుగాన సమ్మోహనానికి పరవశులైన గోపికలు, గోపకాంతలు సమస్తము మరచి, సంసారబంధములను సైతం విస్మరించి వేణుగానానికి దాసోహమై వేణుమాధవుని సన్నిధికి చేరుకున్నారు.

*తరుణులు గొందఱు మూలగేహముల నుద్దండించి రారాక త*
*ద్విరహాగ్నిం బరితాపమొందుచు మనోవీధిన్ విభున్ మాధవున్*
*బరిరంభంబులు సేసి జారు డనుచున్ భావించియుం జొక్కిపొం*
*దిరి ముక్తిన్ గుణదేహముల్ విడిచి బ్రీతిన్ బంధనిర్ముక్తలై.*

(భాగవతం. దశమ. 138వ పద్యం)

శ్రీ కృష్ణుని మురళీమోహన గానము వినిన గోపకాంతలు మంత్రముగ్ధలై పారవశ్యపు పరాకాష్ఠ చేరుకున్నారు. చేయుచున్న పనులను ఎక్కడి వక్కడే విడిచిపెట్టి బయలుదేరారు. గృహోన్ముఖులైన వారు కూడా గృహములను మరచిపోయారు. వేణుగానము వినవచ్చు దిశగా బయలుదేరారు. కొందరు నిజగృహమును విడిచి రాలేకపోయారు. వారు మానసికముగా మాధవునితో గుణాతీతలై దేహము విడనాడారు. అందని దూరమందున్న అతడిని చేరుకున్నారు.

తన్మయత్వము పరాకాష్ఠ చేరుకున్న తరువాత అర్ధనిమీలిత నేత్రములను తెరచిన గోపబాలుడు తనచుట్టూ పరవశత్వంబుతో సేదదీరుతున్న గోపికలను పరికించి చూచాడు. వారిలో తల్లిదండ్రులను వదలి వచ్చినవారు కొందరు! అత్తామామలను వదలి వచ్చిన వారు కొందరు! భర్తలను వదలివచ్చినవారు కొందరు! సోదరులను, సోదరీమణులను వదలివచ్చినవారు మరికొందరున్నారు! మొత్తము సంసారబాధ్యతలనే వదలి వచ్చిన వారెందరో తనచుట్టూ కనిపించారు.

# అష్టావక్రగీత

ముముక్షువులకు జ్ఞానమార్గమును బోధించి, జీవుని యొక్క బంధన స్థితిని తిరస్కరించి ఆత్మయొక్క సహజ ముక్తస్థితిని ప్రజ్ఞతో నిర్ధారించిన అష్టావక్ర మహర్షి జనక మహారాజుల ఆధ్యాత్మిక వాదోపవాదములు **అష్టావక్రసంహితగా** ప్రసిద్ధి చెందాయి. దానికే **అష్టావక్రగీత** అనే మరో పేరున్నది। ఒక శిష్యుడు గురూపదేశము విని అనుభుతిని పొంది వివరిస్తే శిష్యుని స్థాయిని బట్టి గురువు మరోవిషయాన్ని ఉపదేశిస్తూ శిష్యుని ఎదుగుదలను గ్రహిస్తూ ఉపదేశాన్ని కొనసాగించే పద్ధతిలో అద్భుతమైన అష్టావక్రగీత దర్శనమిస్తుంది.

పూర్వము ఏకపాదుడనే బ్రాహ్మణుడు అఖండమైన తపస్సుచేస్తూ శిష్యులకు గంటల తరబడి వేదం చెబుతూ తప్పులను సరిచేస్తూ విసిగించేవాడు. ఆ సమయములో ఆయన భార్య సుజాత గర్భస్థ శిశువు **'నీవే సరియైన గురువైతే... ఇన్ని గంటల వేదాధ్యాపనము అవసరమా'** అని ఆక్షేపిస్తుంది. అది విని కుపితుడైన ఏకపాదుడు **'నా అంతటి వాడికి వక్రభాష్యం చెప్పే నువ్వు అష్టవంకరలతో అష్టావక్రుడిగా'** జన్మిస్థావని శపిస్తాడు. అష్టవంకరలతో జన్మించిన అతడు పుట్టుకతో సమస్త వేదవిజ్ఞాననిధిని స్వంతం చేసికొన్నాడు.

ఆ సమయంలోనే ఏకపాదుడు ధనార్జన కోసం మిధిలానగరమేలే జనక మహారాజు వద్దకు వెళ్ళి తనను 'వేదవేదాంగాల సంపూర్ణ సత్యమెరిగిన పండితుడనని' పరిచయం చేసుకుంటాడు. అప్పుడు జనక మహారాజు ఒక షరతు విధిస్తాడు. 'నా అస్థానంలో 'వంది' అను పండితుని గెలువగలిగితే కోరిన ధనమిస్తానని లేని యెడల 'జలమజ్జిత' అను చెఱువులో బందీగా ఉండవలసి వస్తుందని' హెచ్చరిస్తాడు. అహంకారముతో వాదనకు దిగిన ఏకపాదుడు వందిచేతిలో ఓడిపోయి ఆ జనకమహారాజు 'జలమజ్జిత'లో బందీ అయిపోతాడు.

గత్యంతరము లేక సుజాత పుట్టినింట తలదాచుకొన్న సమయములో ఆమె తండ్రి అయిన ఉద్దాలకుడు అష్టావక్రునికి, అదే వయసుగల తన కొడుకైన

శ్వేతకేతుకు విద్యాబోధన చేస్తాడు. శ్వేతకేతుని తన అన్న అని ఉద్దాలకుని తండ్రి అనుకునే సమయంలో అష్టావక్రునికి నిజము తెలుస్తుంది. తన తండ్రి ఏకపాదుడనీ, మిధిలానగర జనక మహారాజు ఆధీనంలో బందీగా ఉన్నాడని తెలుసుకొని శ్వేతకేతువుతో బయలుదేరి మిధిలా నగరానికి వెళతాడు, జనక మహారాజు ఆస్థాన పండితుడైన 'వంది'తో వాదోపవాదములు చేయగలమని విన్నవిస్తాడు! 'వయసుకు జ్ఞానమునకూ సంబంధము లేదని, తాము జ్ఞానవృద్ధులమని, వందిని ఓడించగలమనీ' సవాలు విసరుతాడు.

జనక మహారాజు ఆస్థానములో అనేక మంది పండితులు, జ్ఞానులు, మునులు, యోగుల సమక్షములో ఎనిమిది సంవత్సరాల వయస్సున్న అష్టావక్రునికి 'వంది' పండితునకు వాదోపవాదములు మొదలౌతాయి.

సృష్టిలో ఉండే ఒక సత్యాన్ని ఒకరు చెబితే... మరొకరు అటువంటి రెండు సత్యములు చెప్పాలి। ఆ విధంగా చెప్పుకుంటూపోతే... చెప్పలేనివారు పరాజయం పాలైనట్లుగా ప్రకటిస్తారు!

మొట్టమొదటి పండితుడు ఒకటవ సంఖ్యకు చెందిన మూడు సత్యములు చెప్పాడు '**ప్రజ్వలించేది అగ్ని ఒక్కటే। సూర్యుడు ఒక్కడే।** సర్వవ్యాపి శివుడు ఒక్కడే' అని అంటాడు. అందుకు అష్టావక్రుడు రెండవ సంఖ్యకు చెందిన మూడు సత్యములు చెప్పాడు. '**ఇంద్రాగ్నులు ఇద్దరు, నారద పర్వతులు ఇద్దరు, అశ్వినీ దేవతలిద్దరు, సంసారమూలమైన భార్యాభర్తలిద్దరు** అని రెండో సంఖ్య నిరూపించాడు. ఆవిధంగా పన్నెండవ సంఖ్య వరకూ నిరాటంకంగా చెప్పుకుపోయిన సమయములో పదమూడవ సంఖ్య గురించి  వంది పండితుడు చెప్పలేక ఓటమిపాలౌతాడు!

'నీకేమి కావాలో కోరుకొనమని' జనక మహారాజు అడిగితే అష్టావక్రుడు 'జలమజ్జితుడై' శిక్షను పొందుతున్న తన తండ్రిని తనకు అప్పగించమని కోరుకుంటాడు. అది నిజంగా శిక్ష కాదని వరుణదేవుడు సంకల్పించిన మహాయాగంలో ఒక ఋత్వికునిగా అతని తండ్రి ఉన్నాడని' చూపించి ఏకపాదుని విడుదల చేస్తాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Gita+Panchamrutam

* * *